30/4/2016

నవగ్రహ స్తోత్రము

(ప్రణీతము: పోచిరాజు కామేశ్వర రావు)

శ్రీకర దినకర సోములు
నాకుజ బుధ ధిషణ శుక్రుఁ డాదిగ శనియున్
రాకేందు రిపులు రాహువు
నా కేతువులన్ స్మరింతు నమిత ప్రీతిన్ 1

ఘన తిమి రారిం గశ్యప
తనయున్ దురితౌఘహర్తఁ దలఁతున్ భక్తిన్
దినకరు జపాసుమ సమున్
జన నోద్దీప్త ప్రచండ సమ్యక్కిరణున్ 2

విమలాంబుజ హిమ వర్ణున్
హిమ గిరిజాధీశ మౌళి హృత్ప్రియ వాసుం
గమలాగ్రజున్ శశాంకున్
నమస్కరింతును నిశాధి నాథున్ సోమున్ 3

అశనిద్యుతి సమ భాసితు
ని శక్తిహస్త విభవు ధరణీ సంజాతున్
విశ దాంగారక నామున్
భృశ మంగళకరు నుతింతుఁ బేరిమి తోడన్ 4

గమ్యా ప్రమేయ రూపున్
రమ్య ప్రియంగు నవ కుట్మల సమశ్యామున్
సమ్యక్సత్త్వ గుణ నిధిన్
సౌమ్యగ్రహ బుధు నుతింతు సమ్మోదముగన్ 5

అమర ముని వరాచార్యున్
విమలాత్ముం గాంచన నిభ విలసిత దేహున్
సముచిత రీతి బృహస్పతి
నమస్కరింతు నిల భక్తి నలినజ కులజున్ 6

సకలాసుర వర గురువుఁ గ
నక సన్నిభ నవ్య కుంద నాళాభాంగుం
బ్రకటిత శాస్త్రాచార్యుని
నకలంకు నుతింతు శుక్రు నగ్ని ముఖు నిలన్ 7

యాముని సమాన దేహ
శ్యామున్ ధర్మాగ్రజు రవి సంజాతున్ ఛా
యామార్తాండ సుపుత్రున్
పేమారు నుతింతు శనిని విలసిత గాత్రున్ 8

అతి వీరు నర్ధ కాయుని
సతి సింహిక ముద్దుపట్టిఁ జంద్రా దిత్యా
మిత దళనాసక్త మతిన్
సతతము రాహువు నుతింతు సద్భక్తి నిలన్ 9

కుసుమామల దళ సన్నిభు
నసదృశ రౌద్రాత్ము ఘోరు నతులిత రౌద్రున్
లసితగ్రహ తారా విభు
వసుధం గేతువు నుతింతుఁ బరమప్రీతిన్ 10